# Andhra Jyothi

## Hysea

**Date: 09/07/2015 | Edition: Hyderabad | Page: 3 | Source: Bureau | Clip size (cm): W: 10 H: 6**

**Clip: 1 of 1**


## నేటి నుంచి గచ్చిబౌలి ట్రిబుల్‌ఐటీలో మెగా హ్యాకథాన్

**ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ:** 'హ్యాకర్స్' ఎలాంటి సమస్యలకైనా సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాన్ని చూపుతారు. ఒక అంశాన్ని ఎంచుకొని పగలు, రాత్రి అనే తేడా లేకుండా 24 గంటల్లో సాఫ్ట్‌వేర్ ప్రోగామింగ్ ద్వారా ఒక అప్లికేషన్‌ను రూపొందించడమే హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశం. స్మార్ట్ సిటీస్ నేపథ్యంలో ఒకేసారి వందలాది హ్యాకర్స్ పాల్గొనే మెగా హ్యాకథాన్‌కు ఇప్పుడు గచ్చిబౌలిలోని ట్రిబుల్ ఐటీ వేదికగా నిలిచింది. నేటి నుంచి 11 వరకు మూడు రోజుల పాటు స్టార్టప్‌లకు మరింత ఊతం ఇచ్చేలా హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా హ్యాకర్స్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) ఆధ్వర్యంలో ఈసదస్సును నిర్వహిస్తున్నారు. ఇందులో మూడు అంశాలైన మెగా హ్యాకథాన్, హ్యాకర్ హైరింగ్, డీప్ డైవ్‌టెక్ సెషన్స్ ఉంటాయి. స్మార్ట్ సిటీస్ కోసం మెగా హ్యాకథాన్‌ను రెండ్రోజులు నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. 10న సాయంత్రం ఫలితాలను వెల్లడిస్తారు. 11న హ్యాకర్ హైరింగ్‌ఈవెంట్ ఉంటుంది. ఇందులో స్టార్టప్‌లకు అవసరమైన ఐటీ నిపుణులను ఎంపిక చేస్తారు. వీరిలో విద్యార్థులతో పాటు ఉద్యోగ ఐటీ నిపుణులూ ఉంటారని హైసియా అధ్యక్షులు రమేష్ లోగనాథన్ తెలిపారు. క్లౌడ్ కంప్యూటింగ్, మొబైల్, ఇంటర్నెట్‌ఆఫ్‌థింగ్స్,సెక్యూరిటీ వంటి సాంకేతిక అంశాలపై ఆలోచనలతో అప్లికేషన్స్‌ను రూపొందిస్తారన్నారు. గత ఏడాది కాలంలో నగరంలో ఐటీ ఈవెంట్లు నిర్వహించిన వారంతా ఇందులో పాల్గొంటున్నారని, అందుకే దీన్ని మెగా హ్యాకథాన్‌గా పేర్కొంటున్నామని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు హైదరాబాద్ హ్యాకర్స్‌డాట్‌ఇన్ (http://hackersummit.in/) సంప్రదించాలని తెలిపారు.